# వినిపించని కేక

డాక్టర్ కేతు బుచ్చిరెడ్డి

ఆమె పేరు ఎల్లమ్మ. తల్లితండ్రులు పెట్టిన ఆపేరుతో ఆమెను ఇపుడు ఎవరూ పిలవడం లేదు. కారణం ప్రస్తుత తన శారీరక, ఆర్థిక దుస్థితి.



'ముసల్దానా' అనే పిలుస్తారిప్పుడందరూ ఎవరో ఒకరు. అరా. 'అవ్వా' అని పిలుస్తారప్పుడప్పుడు. 'ఎల్లమ్మ'అని పిల్చినా ఎవర్నోలే అనుకునేంత వరకు వచ్చిందంటే, తనకే ఆశ్చర్యం, నిర్వికారం కలుగుతుంది అట్లాగని, 'అంతో ఇంతో'గా ఉన్న తనగతాల్ని చెప్పి ఇతరులనుండి జాలి పెంచుకోవాలని తనెపుడు అనుకోలేదు, ఇష్టం లేదు కూడా

సన్నగా జీలగ బర్రలా ఉంటుంది ఎల్లమ్మ. తైల సంస్కారం లేని చింపిరి చింపిరిగా తెల్లగా పత్తి బుట్టలాంటి తలతో పీలికలు పీలికలుగా ఉన్న చీర, రవికమీద జీవితంలో తను తిన్నన్ని ఎదురు దెబ్బల్లా ఉన్న ముడులు, అతుకులు, ఒక కాలికి తోలు, మరో కాలికి రబ్బరు చెప్పులు, శిథిలావస్థలో ఉండి పురి కొసల్తో కాళ్లకి కట్టినవి, లోతుకు పోయినా చూపు, కళ తగ్గని కళ్లతో, లొక్కిదవళ్లతో – ఇదీ ఆమె

ఆకారం శిశిరంలో ఆకులు రాల్చిన చెట్టులా, ఇంట్లో అందరూ ఒత్తి, నొక్కి, చివరికి కొట్టినా రాని పేస్టు అయిపోయిన టూత్ పేస్టు ట్యూబ్‌లా, అరిగిపోయి చాలా మటుకు పుల్లలన్నీ పోయిన పొరక్కట్టలా, ఉంటుందామె ఇలా ఎవరికి తోచిన విధంగా వాళ్లు ఆమె ఆకారాన్ని గూర్చి అనుకుంటారు ఆకాలనీ వాసులు

ఆకాలనీ పేరు దామోదర్ కాలనీ. యజమాని పేరుతో ఆకాలనీ పిలువ బడుతోంది. మహాత్ముల,

నాయకుల, దేవుళ్ల పేర్లతో దేశంలో ఎన్నో కాలనీలున్నాయి. తను కష్టపడి ఆర్జించిన డబ్బుతో కట్టించిన ఆ కాలనీకి ఎవరు పేరో పెట్టడం దేనికి?వాళ్ల పేర్లు ప్రజలు ఎట్లాగూ మరచి పోరు. తన కాలనీకి తనపేరే ఎందుకు పెట్టుకో కూడదు?కాలనీలో జనం ఉన్నన్నాళ్లు తన పేరు గుర్తు పెట్టుకుంటారని యజమానికి ఓ శుభసందర్భాన మెరుపులాంటి ఆలోచన రావడం తన పేరే ఆ కాలనీకి ఖాయం చేయటం జరిగింది. పదునైదు ఇళ్ళు కట్టించి , ఇళ్లకు తన కాలనీ నెంబర్లు ఇచ్చాడు– పోలీసు కానిస్టేబుళ్లకిచ్చినట్టు. పదో నెంబరు ఇంటాయన అనో, మూడో నెంబరు ఇంటాయననో, పదిహేనో నెంబరు ఇంటి పిల్లలనో చెప్తేనే కాలనీ వాళ్లకు అర్థమయ్యేది. అదే వాళ్లకి ఖచ్చితమైన గుర్తింపు కార్డు లాంటిది. ఇళ్లన్నీ ఒకే టైపులో యూనిఫాంగా ఉంటాయి. బాడుగ కూడా అంతే. అన్నీ మధ్యతరగతి వాళ్ల కోసం ఉద్దేశించినవి కాబట్టి క్రింది తరగతి వాళ్లు కానీ, పై తరగతి వాళ్లు కానీ ఆ కాలనీలో కాపుర ముండటానికి రారు.

మబ్బు పట్టినా, ముసురు వచ్చినా, సూర్యుడైనా కనిపించకపోవచ్చు. ఆదివారమో, సెలవో అయితే ఉద్యోగి ఆఫీసుకు, పిల్లలు స్కూలుకు వెళ్లక పోవచ్చు. కానీ ఎల్లమ్మ ప్రతిరోజు తప్పని సరిగా ఆ కాలనీకి వస్తుంది–ఒక చేతిలో చీపురు, కట్టిపుల్ల, మరో చేతిలో గోనెసంచి భుజాన వేలాడుతూ. సిమెంటు చెత్త కుండీలో పుల్లతో గెలికి పాత పేపర్లు, ఖాళీ పాల ప్లాస్టిక్ పాకెట్లు, పాత రేకు డబ్బాలు , పారేసిన ప్లాస్టిక్ సామాన్లు ఏరి సంచిలో వేసుకుంటుంది. వాటిని అమ్ముకుంటుంది. కాలనీ లోపల ఇళ్ల చుట్టూ చీపురుతో శుభ్రం చేస్తుంది. మనిషి అసహ్యంగా కనిపిస్తున్నా అయిష్టంగా నైనా కాలనీ వాసులు ఆమెను లోపలికి రానిస్తారు. పనిమనుషులు ఎగరగొట్టినప్పుడు, వీళ్లేనప్పుడు ఇళ్లల్లో కూడా పని చేయించుకుంటారు. చేసిన పనికి ఏమీ అడగదు. చద్దన్నం పెట్టినా సంతోషిస్తుంది. 'ఏమీలేదు ఫో' అన్నా 'సరే' అంటుంది.

పదో నెంబరు ఇంటి పాపారావు, "ముసల్దాన్ని ఇంట్లోకి రానిచ్చి నప్పుడు జాగ్రత్త. ఏమరితే డబ్బు, దస్కమో, వస్తువులో పట్టుకు పోగలదు. ఇలాంటోళ్లే నమ్మకం కల్గించి పిల్లల్ని కూడా ఎత్తుకపోయి అమ్ముకోగలరు", అని ఇంటి వాళ్లను హెచ్చరిస్తుంటాడు. అయినా ఎల్లమ్మ ఆ ఇంటికే మిగతా ఇళ్లకన్నా ఎక్కువగా వస్తుంది, పాపారావు భార్య, కూతుళ్లు 'అవ్వా'అని ఆప్యాయంగా పలుకరిస్తారని.

హాబీగా హోమియోపతి నేర్చుకుని , తానే అపర హానిమన్ అనుకునే పదిహేనో ఇంటాయన రాఘవయ్య ఎల్లమ్మ ఆకారం, చేస్తున్న పనిని బట్టి 'సల్ఫర్ పేషెంట్' అని నామకరణం చేశాడు.

'నడుస్తున్న దరిద్ర దేవత'గా ఎల్లమ్మను పోల్చి తన ఉపమానానికి తనే పొంగి పోయాడు నాలుగో ఇంట్లోని కవి. "పతితులార, భ్రష్టులార, బాధా సర్పదష్టులార, ఏడవకండేడవకండి" అని పాడుకో వాలని పిస్తుంది ఎల్లమ్మను చూస్తే" అంటాడు నాలుగో ఇంట్లోని కవికుమారుడు.

"అంతా పూర్వజన్మ సుకృతం. ఏదిక్కూ లేకుండా, నా అనే వాళ్లు లేక ఒక్క ప్రాణం కోసం ఆ ఒక్క జీవి పాట్లు" వేదాంతం వల్లిస్తాడు. ఎల్లమ్మను చూసి, పన్నెండో ఇంటాయన రామకృష్ణయ్య.

ఒక రోజు ఉదయం చెత్తకుండీని పుల్లతో గెలుకుతున్న ఎల్లమ్మకు సన్నటి వస్తువు మెరుస్తూ కనిపించింది. చేత్తో తీసి, దుమ్ము దులిపి, చీరకొంగుతో తుడిచింది. బంగారురాళ్ల ఉంగరం! సంచి, చీపురు, కట్టెపుల్ల అక్కడే పడేసి , కాలనీలో ఎవరిదో, పొరపాటున పారేసుకున్నారని, ఇల్లిల్లు తిరిగి, అడిగి ఇవ్వటానికి బయల్దేరింది.

"ఏయ్, ముసల్దానా! మాదేలే. ఇలా ఇవ్వు. మా ఆరోదానిది." అని లాక్కునేంత పని చేశాడు, పాపారావు.

ఎల్లమ్మ పాపారావు కళ్లలోకి చూసింది.

"ఏందే! ఎదవ బంగారానికి గతి లేక అబద్ధం చెప్తాననుకున్నావా?" అన్నాడు.

దబాయింపు మాటలు చెవినిపడి , ఇంట్లోని పాపారావు భార్య ఆరుగురు అమ్మాయిలు వచ్చారు.

"ఏంటండీ?" అంది భార్య అనుమానంగా.

"ఏంటి నాన్నా" అన్నారు, ఆరుగురు కూతుళ్లు, కుతూహలంగా.

"మీరంతా నోళ్లు మూసుకుని లోపలికి పొండి" కళ్లెర్ర చేసి గదమాయించాడు పాపారావు.

వాళ్లు లోనికి పోయారు. తలుపు వేశాడు.

"ఇది బంగారందికాదు. ఒట్టి ఇత్తడిది. ఉఁ.... రోజూ చద్దిబువ్వ పెడతాంలే. నాకిచ్చెయ్ ఆఉంగరం. ముసల్దానివి నీకెందుకు? ఎవరన్నా తన్ని తీసుకోగలరు.... అయినా నా కూతురుకిస్తే నీ మనవరాలికిచ్చినట్లనుకో", బెదిరింపు, అనునయింపు పాపారావు మాటల్లో.

"బంగారానికి, ఇత్తడికి ఎత్తేసం తెలుసలేయ్యా..... అందర్నీ అడుగుతానయ్యా. ఎవుర్ది కాదంటే నీకే ఇత్తా" ఎల్లమ్మ గొంతు పెకల్చింది. మిగతా ఇళ్ల వైపునడిచింది.

"పది రూపాయలిస్తాను నీకు బహుమానంగా. అది మాదే. ఇచ్చెయ్. మా చిన్న కొడుకుది," అని ఆరో ఇంటాయన భూషణం అంటుండగానే, మెల్లగా పిల్లిలా పాపారావు చేరాడక్కడికి.

"మీదని ఏంటి గురు", అన్నాడు పాపారావు. తన వస్తువే ఎవరో కొట్టేస్తున్నంత బాధతో.

"మీ ఇద్దరు రండయ్యా. ఎవురిదో ఏమో అందర్నీ అడగతాను," అంది ఎల్లమ్మ.

ఇద్దరూ నిరాశ పడ్డారు. అయినా ఆశచావక, ఒక ఆలోచనకు వచ్చారిద్దరూ . ముసల్దానికి ఎలాగైనా టోకరా కొట్టి, ఇద్దరూ పంచుకుందుకు రాజీ పడ్డారు.

చటుక్కున ఐదో ఇంట్లోకి దూరింది ఎల్లమ్మ.

"నాదే ఆ ఉంగరం ఇచ్చెయ్. బిర్రుగా ఉంటే వేసుకోవడం లేదు. నా భార్యకిస్తే ఏ పోపుల డబ్బా లోనో వేసింది. కనిపించడం లేదని నా భార్య మొన్ననే మొత్తుకుంది." నమ్మ చెప్పాడు సుబ్బారావు.

"ఎవురూ కాదంటే అందరూ ఒప్పుకుంటే నీకే ఇత్తాలేయ్యా" అన్నది ఎల్లమ్మ.

'ముసల్ది నమ్మి సొమ్ము ఇవ్వదే' సుబ్బారావు అనుకుంటుండగానే, పాపారావు, భూషణం కలిసారు. ముగ్గురూ ఒకటైనారు. ఆలోచనలు ఒకే దారిలో నడిచాయి.

'పోలీసులకు అప్పచెప్తే, మక్కె విరగ్గొట్టి బొక్కలో తోస్తారు. నేను మంచోణ్ని కాబట్టి ఎవరికీ చెప్పను. ఇలాగియ్యి. ఎక్కువ మాట్లాడితే మా ఇంట్లోనే దొంగిలించావని చెప్తాను " అన్నాడు రెండో ఇంటాయన. బయపెట్టాడు, బ్రతిమలాడాడు.

అందరూ "మా దంటే మాది" అంటున్నారు ఎల్లమ్మకు ఏమీ తోచటంలేదు ఇళ్లల్లోని మరి కొందరు ఒకరొకరే ఎల్లమ్మ చుట్టూ చేరారు

## బుల్లి తెరమీదకి షబ్నా యింకరాదా?



అంతర్జాతీయ చలన చిత్రోత్సవ వేదికమీద కెక్కి సఫ్దర్ హష్మిని- గవర్నమెంట్ చంపించింది అని పెద్ద సభలో బాంబు ప్రేల్చినట్లు ప్రకటించిన షబ్నా ఆజ్మీ అందర్నీ ముఖ్యంగా కేంద్ర సమాచార శాఖమంత్రి భగవత్‌ని చకితుడ్ని చేసింది! సినిమా తెరమీదనే అంతంతమాత్రంగా వున్న ఆమె యిప్పుడింకా టి. .వి. తెరమీద కనపడదేమో- అయితే నేం- షబ్నా పేరు దేశవ్యాప్తంగా మ్రోగిపోయింది- పొలిటిక్స్‌లోకి . రావాలనుకుంటే ఆమెకిదే ఛాన్సు- అపోజిషన్ అయితేనేం పార్లమెంట్ కో, అసెంబ్లీకో మెంబర్ అవ్వొచ్చును కదా!

"అది మాదే నా రెండో కొడుక్కి చేయించింది ఆ మధ్యనే పోతే, పనిమనిషి తీసిందని పోలీసు రిపోర్టు కూడా ఇచ్చాను. 'నానా హింసలుపెట్టినా పనిమనిషి ఒప్పుకోలేదు. కానీ పని మానేసింది ఉంగరం మాత్రం దొరకలేదు ' ఒకటో ఇంటాయన చెప్తుండగానే, "పని మనిషి దొంగదని ఎవరూ పనిలోకి పెట్టుకోలేదు అందుకే రోడ్డుమీద పడింది పాపం, మిగతాది పూర్తి చేశాడు రెండో ఇంటాయన కసిగా

"మీదే అని గుర్తేమిటి?" చాలా గొంతులు కలిశాయి

"మా రెండోవాడి వేలికి తొడిగి చూడండి ఉంగరం అడుగున 'కె బి' అని ఉంటుంది 'కె బాస్కర్' అన్నాడు

"ముసల్దానికేమన్నా ఇవ్వు" రెండో ఇంటాయన అన్నాడు

"ఎందుకూ? మా వస్తువు అదృష్టంకొద్దీ మాకొచ్చింది?"అంటూ తీసుకొని ఇంట్లోకి వెళ్ళాడు.

అందరూ మెల్లగా జారుకున్నారు– కొందరు తప్పు చేసిన వాళ్ళలా తలలు వంచుకొని, కొందరు చాన్సు పోయిందని మనసులో గింజుకొని.

ఎల్లమ్మ ప్రేక్షకురాలిలా అంతా చూస్తూండిపోయింది. తనకు ఏమీ ఇవ్వనందుకుగానీ, ఒక్కరూ ఒక్క మంచి మాట అననందుకుగానీ ఎల్లమ్మ బాధపడలేదు అసలు మనిషికి వస్తువు చేరినందుకు కొండంత సంతృప్తి పొందింది

మెల్లిగా అడుగులు వేస్తూ, సిమెంటు చెత్తకుండ దగ్గరికి చేరింది కట్టిపుల్ల, చీపురు, గోనెసంచి చేతులతో అందుకొంది

* * * * * * *

ఆ రోజు–

భళ్ళున తెల్లారింది

ఎల్లమ్మ అలవాటుగా, మామూలుగా ఆ కాలనీలోని సిమెంటు చెత్తకుండీ దగ్గరికి చేరింది ఒక చేతిలో కట్టిపుల్ల, చీపురు, మరో చేత్తో, గోనెసంచి భుజంమీద వేలాడుతూ కట్టిపుల్లతో చెత్త కదిలించింది. పుల్లకు బరువుగా తగిలింది చేత్తో తడిమింది మెత్తగా తగిలింది చెత్త తొలగించింది పసిగుడ్డు? పాత్తిళ్ళు పక్కకు తొలగించింది. ఆడబిడ్డ?' బలహీనంగా శ్వాస పీలుస్తూ, చాతీ, కడుపు కదిలిస్తూ ఆశ్చర్యం! ఆందోళన"

కట్టిపుల్ల, చీపురు, గోనెసంచి అక్కడే పడేసి బిడ్డను అందుకొని, అక్కున చేర్చుకుంది.

"సచ్చిపోయినాదని పారేసినారు, ఏందో?" తనలో నే అనుకుంది.

ఇల్లిల్లు తిరిగి అడిగి అప్పగించటానికి బయల్దేరింది.

ఎల్లమ్మ పదో నెంబరు ఇంటి పాపారావు తలుపు తట్టింది. తలుపు తీసి, ఎల్లమ్మను, చేతిలోని బిడ్డను చూసి అదిరిపడి, వెంటనే తన వెనుకే తలుపుమూసి, "ఏంది ముసల్దానా, పొద్దున్నే శనిలా ఆడబిడ్డ నెత్తుకొని వచ్చినావు"' అన్నాడు

"సచ్చిపోయిందనేమో ఎవరోసెత్తకుండీలో ఈ పసగుడ్డును పారేసినారు ఎవురిబిడ్డో కనుక్కొని ఇచ్చేసి పోదామని వచ్చినా" అన్నది మెల్లగా ఎల్లమ్మ

"ఏమో ఎవరికేం తెలుసు? ఇదేమన్నా వస్తువా ఉపయోగపడుతుందని తీసుకొని వాడుకోవటానికి బిడ్డే! ఆడబిడ్డే" ఇంత వరకు ఒక బిడ్డ పెళ్లి కూడా చేయలేక ఛస్తున్నా కూతుళ్ళందరి పెళ్ళిళ్ళు చేయడానికి ఈ ఒక్క జన్మచాలదు. ఎన్ని జన్మలు కావాలో ఏమో? అయినా ముందు ఇక్కడ్నుండి పోతావా? పోవా? ఫో?" అన్నాడు.

"ఏమండీ?" భార్యకేక

"నాన్నా?" కూతుళ్ళ అరుపు.

"పిల్లల్ని పారేసుకోవడానికి మాకేం గతిలేదనుకున్నావా? అంతా ఆడపిల్లలయినంత మాత్రాన అంత చులకనగా కనిపిస్తున్నామా ముసల్దానా నీకు? ఇక్కడ్నుంది పో, ఫో?" అంటూ లోనికి పోయి తలుపు దభాల్న వేసి, కిటికీలు కూడా మూశాడు. "కాలనీలో అందరికీ చూపిస్తుందేమో," అనుకున్నాడు పాపారావు.

నివ్వెరపోయి చూసింది ఎల్లమ్మ. అక్కడ నుండి కదిలింది.

"పాలుగారే పసిగుడ్డు. పారేయడానికి ఆ తండ్రి మనసెట్లా ఒప్పిందో? అది మనసా? కాదు! ఎండిపోయి నెర్రెలు చీలిన అనంతపురం చెరువుకానీ. ఆ తల్లిది గుండెకాయకాదు. గుండ్రాయి? ఎల్లమ్మ నుండి విషయం తెలుసుకొని, తన ఉపమానానికి తనే పొంగిపోయాడు నాలుగో ఇంటి కవి

"రూపాయి విలువ, పాపాయి విలువ పాతాళానికి పడిపోయింద"ని వెనుకటి కొక కవి వాపోయాడు," అందుకున్నాడు నాలుగో ఇంటి కవికుమారుడు.

అందరూ ఒక రొకరుగా ఇళ్ళ బయటికి వచ్చారు– అమ్మలక్కలూ, అయ్యలు అన్నలు

"సచ్చిపోయినాదని పారేసినారేమో.పొరపాట్న.

ఎవరి బిడ్డో తీసుకోండి అమ్మలూ, అయ్యలూ", అంది ఎల్లమ్మ అందర్నీ ఉద్దేశించి

"చీ! చీ!!"

"పాడు! పాడు!!"

"అబ్బెబ్బె"

కాలనీలోని ఆడా మగా అందరూ చీదరించుకున్నారు.


"మాది కాదంటే మాదికాదు" అన్నారు.

"నిద్రపోయే వాళ్లను లేపవచ్చు నిద్ర నటించేవాళ్లను లేపటం కష్టమన్నట్లు. పొరపాటున పోగొట్టుకుంటే తిరిగిస్తే తీసుకుంటారు. కావలసి పారేసినప్పుడు తీసుకోవడానికి ఎవరికీ ఇష్టం ఉండదు", జనాంతికంగా అన్నాడు. తొమ్మిదో నెంబరు ఇంటాయన చలపతి

"పదో నెంబరు ఇంటి పాపారావు రాలేదేమిటి?" అనుమానంతో ప్రశ్నించాడు ఎనిమిదో నెంబరు ఇంటాయన శంకర్రావు.

"అందరూ వచ్చినా, పాపారావు కుటుంబం వాళ్ళు బయటికి రాలేదంటే... పాపారావు భార్యకు నొప్పులు వస్తుంటే నిన్న సాయంత్రం రిక్షాలో ఆస్పత్రికి తీసుక పోయాడు ఈ పసిబిడ్డ పాపారావు... అయినా నాకెందుకులే. ఎవరెట్టాపోతే మనకెందుకులే," అంది ఎనిమిదో నెంబరు ఇంటి శంకర్రావు పెళ్ళాం నాగమ్మ.

"ఆయన దురదృష్టమేమో ఆరుమంది అంతా



ఆడపిల్లలే పెళ్ళీడు దాటి పోయి ముదురు బెండకాయల్లా ముగ్గురు, నవనవలాడే రాయదుర్గం వంకాయల్లా పెళ్ళి కెదిగి ఇద్దరు, ఆఖరిదేమో మామిడిపిందెలా మూడేళ్లది కొడుకు కావాల కావాలని పాపారావు ఎలపంతంతో– ఆ ఇల్లాలు పాపం కని కని– అంధరీ ఆడపిల్లల్నే ప్రసవించింది కొడుకు పుడతాడని ఆశించారేమో– ఆడపిల్ల పుట్టేసరికి ఎమోనమ్మా అయినాజెర్సీ ఎనుముల్లా ఎదిగిన ఆడపిల్లలకు పెళ్ళి కాకుండా ఇంట్లో తిరుగుతూ ఉంటే నా కడుపు తరుక్కుపోతుందమ్మా, నీకెట్లా ఉండాదో గానీ వయసు శానా పెద్దది గదా కాలుజారి కడుపువస్తే కన్న వాళ్లయినా కడుపులో పెట్టుకోలేరుగదా పెళ్లిళ్లు చేస కూతుళ్లను కాన్పుకు పల్చుక రావల్సింది పోయి తల్లే కంటూ కూచుంటే– మనవళ్లను ఎత్తుకోవాల్సిన చేతుల్తో ఇంకా కన్న బిడ్డల్నే ఎత్తుకుంటున్నాడా పాపారావు ఇవన్నీ చూస్తే నాకైతే కంపరంగా ఉంటుంది నేనన్నానని ఎవరికీ చెప్పొద్దు " అంది తొమ్మిదో నెంబరు ఇంటాయన చలపతి భార్య చంచల

"అయినా మొగుడికి బుద్ధి లేకపోతే ఆడదానికి ఆమె కన్నా బుద్ధి ఉండద్దా? ఆపరేషను చేయించుకోవచ్చుగదా" వంత పాడింది ఒకటో ఇంటామె

"మొగుడికి భయపడి సస్తుంది ఆ మొగుడేమో కొడుకు పుట్టే వరకు కను కను అంటూ ఉంటే సస్తుందా," తాళం వేసింది చంచల

"పాపారావు పాపారావు వస్తున్నాడు," మాటల్తో, సైగల్తో భార్యను హెచ్చరించాడు తొమ్మిదో ఇంటి చలపతి

"నిన్న సాయంత్రం నిండు చూలాలిని నా భార్యను ఆస్పత్రికి తీసుకు పోయాను కడుపులోనే బిడ్డ చచ్చిపోయి పుట్టింది వట్టి చేతుల్తో ఇద్దరం ఇంటికి తిరిగొచ్చినాము కడుపు తరుక్కు పోతోంది అయినా పండంటి బిడ్డ ఇంతకన్నా బలంగా కానీ మగబిడ్డ ప్రాప్తం లేనప్పుడు ఏ బిడ్డ అయితేనేం తలదించుకొని దిగులుగా చెప్తున్న పాపారావు మాటలు విన్నవాళ్లకు కొంత ఆశ్చర్యం, గిల్టీగా ఫీలయ్యారు

భుజంతట్టి "దిగులు పెట్టుకోకు పాపారావు అంతా దైవ ఘటన మన చేతుల్లో ఏముంది చెప్పు " చలపతి సానుభూతి మాటలు చెప్పాడు అందుకోసమే వచ్చానన్నట్లు అక్కడ నుండి వెంటనే ఇంటికి కదిలాడు పాపారావు

"ఎవరి పాపమో! ఏమి శాపమో!! నాలుగో ఇంటి కవి తన సంతాపాన్ని రైమిక్‌లో ప్రకటించాడు.

"అయితే పాపారావు, ఆరుగురు కూతుళ్లు ఆరిపోనికుంపట్లలా నట్టింట్లో తిరుగుతుంటే ఆయనకి పాపం నిప్పుల మీద నడిచినట్లే ఉంటుంది నిప్పుతొక్కిన కోతిలా ఎపుడూ చిందులేస్తూ ఉంటాడందుకనేనేమో ఆఫీసులో లంచాలకు కక్కుర్తిపడుతుంటాడని అందరూ అంటారు అన్నీ ఆడ ముండలే అని కంటూ పోతే పాపారావు ముందు ముండమోస్తాడు' సానుభూతిని, సలహాను కలిపి ప్రకటించాడు నాలుగో ఇంటి కవి కుమారుడు

ఎల్లమ్మ కాసేపు ఏమీ తోచక బిడ్డతో అలాగే నిలుచుండి పోయింది

బిడ్డ సన్నగా, కీచుగా ఏడుస్తోంది

"ఎవరికి పుట్టిన బిడ్డరా వెక్కి వెక్కి ఏడుస్తోంది తల్లి తండ్రి తెలియని బిడ్డ అడ్రసు లేని కార్డు!" నాలుగో ఇంటి కవి కుమారుడికి వద్దన్నా కవితలు గుర్తొస్తున్నాయ్ ఆవేశంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నాడు

అందరూ– ఒక్కొక్కరే మెల్లగా ఇళ్లల్లోకి జారుకున్నారు ఉంగరం దొరికిన రోజున అందరూ 'మాదంటే మాది' అని ముందుకు వచ్చారు ఆ విషయం గుర్తుకు వచ్చి ఎల్లమ్మ మనసులోనే మెల్లగా నవ్వుకొంది వెంటనే కన్నవాళ్లుకాని, కాచుకుంటామన్నవాళ్లు కానీ ఒక్కరైనా ముందుకు రానందుకు బాధపడింది

ఆలోచించి, అనుమానించి, మళ్ళీ పాపారావు ఇంటికి వెళ్లి తలుపు తట్టింది పాపారావు తలుపు తీసి, వెంటనే తన వెనకాలే తలుపువేసి, ఇంట్లో వాళ్ళను కళ్లతోనే నోళ్లు మూసి, తడబడుతూ, "ఏం? మళ్ళీ ఎందుకొచ్చావు?" అన్నాడు.

తలెత్తి పాపారావు కళ్లలోకి చూసింది ఎల్లమ్మ, పాపారావు తలదించుకునే "ఎక్కడన్నా అనాధ శరణాలయంలో ఇవ్వు బిడ్డని. మాటి మాటికి ఇక్కడికెందుకొస్తావు? వెళ్లిపోతావా? మెడపట్టి గెంటమన్నావా?" కర్కశంగా అన్నాడు.

"ఎందుకులే నాయనా, పోతాను," అంది ఎల్లమ్మ అడుగులు ముందుకు వేస్తూ

ఆ ఇంట్లో ఆ పసిగుడ్డును కన్న తల్లి వచ్చి కడుపు కాలిపోతోంది. పేగులు కదలి కదలిపోతున్నాయ్. కేక వేసి పడిపోయింది.

ఆ మంటలు కనిపించలేదు ఆ కేక వినిపించలేదు

బద్దలవడానికి సిద్ధమైన అగ్ని పర్వతంలా ఉన్నాడు పాపారావు. బద్దలై ఉబికి వచ్చిన లావాలా కనుగోళాల నుండి నీరు కారి, పెదవులు తాకి నోటిలోకి జారింది ఉప్పగా, వేడిగా గొంతు దిగింది కన్నీరు కడుపులో దాచుకున్నాడు పాపారావు

ఎల్లమ్మ చేతిలో బిడ్డతో అడుగులో అడుగువేస్తూ సిమెంటు చెత్తకుండీని చేరుకుంది కట్టెపుల్లు, చీపురు, ఖాళీ గోనెసంచిలో వేసి, ఎడమ చేత్తో పట్టుకొని భుజం మీద వేసుకొంది. కుడిచేత్తో బిడ్డను పట్టుకొని భుజంమీద వేసుకొంది. బిడ్డ సన్నగా ఏడ్వడం మొదలు పెట్టింది. కళ్ళు మూస్తూ తెరుస్తోంది. చూడాలనిపిస్తున్నా క్షణ క్షణం పాడు ప్రపంచమే కనిపిస్తోందని మళ్ళీ మళ్ళీ కళ్ళు తెరిచి మూసుకుంటుందేమో!

ఎల్లమ్మ కాళ్ళు కదిలాయి. టీ బంకు వైపు సాగాయి, పాడు పాలుకొనితాపాలని.

అప్పుడే పుట్టిన మగబిడ్డ ఎర్రటి రక్తాన్ని పులుముకుంటూ మారుపుతల్లి ఒడిలోంచి దిగి ఊర్లోకి అడుగు పెట్టాడు. ఊరు ఆహ్వానించింది.

అతడే ఉదయించిన సూర్యుడు. ●



# మళ్ళీ జీనత్ "గ్యాంగ్"

సంసారంలో పడిపోయి– బిడ్డ తల్లి అయిన తరువాత యింకా ఏం 'సెక్సు బాంబ్' అంటూ జీనత్ అమన్‌ని కొట్టిపారేసే వారుండొచ్చును గాని జీనత్‌కి మాత్రం యింకా తన అంగ సౌష్టవం మీద పరిపూర్ణ విశ్వాసం వుంది. అందుకనే 'గ్యాంగ్' సినిమాలో పాత్ర సంపాదించుకుంది అయితే యీ గ్యాంగ్ 'తీస్తున్నది యెవరో కాదు తన భర్త మజ్‌హర్‌ఖానే. టి. వి తెరమీద బాగా పాప్యులర్ అయిన మజ్‌హర్‌ఖాన్ వెండి తెరమీద భార్య ద్వారా తిరిగి కాస్త స్టార్ వాల్యూ సంపాదించుకుందామని అనుకుంటున్నాడు ఈ సినిమాలో జాకీష్రాఫ్ కూడా వున్నాడు "జీనీ ఖేబీ' అంటూ యివాళ బేబీ తల్లి అయిన జీనత్‌ని అనరుకాని – డింపుల్ కపాడియా కన్న తీసి పోయానా? అంటున్నది జీనత్అమన్